
# సింగరేణి యాజమాన్య అధికారుల వైఫల్యం

**రామకృష్ణాపూర్-నవభూమి :**సింగరేణి కార్మికులకు వైద్య చికిత్స,మందులు అందించడంలో సింగరేణి యాజమాన్యం,అధికారులు వైఫల్యం చెందారని ఏఐటీయూసీ నాయకులు మండిపడ్డారు. సోమవారం ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీసీఎంఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా , మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర నారాయణ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మందులు అందించడంలో ఎందుకు విఫలం అవుతున్నారని ప్రశ్నించారు. గత 2 నెలలుగా పూర్తిస్థాయిలో సరఫరా లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన నేటికి సమస్య పరిష్కారం కాలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి ఔషధాలను వెంటనే పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్, నాయకులు బట్టు, సంపత్, అఫ్రోజ్ ఖాన్, అడ్డు శ్రీనివాస్, గజ్జి రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక



**కాటారం,జూన్ 9 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కాటారం సబ్ సెంటర్ లోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని,త్రాగు నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాతే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని తెలిపారు.ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్.సుమన్,ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,ఏఎన్ఎం నాగరాణి,ఆశా కార్యకర్తలు సుజాత,పార్వతి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన కాంగ్రెస్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సర్వ అక్షిత్




**మంగపేట, జూన్ 09(నవభూమి):** ఏటూరునాగారం సామజిక హాస్పిటల్ లో జనగాం శ్రీలత అనే డెలివరి పేషంట్ కు అత్యవసరం గా ఏ పాజిటివ్ రక్తం కావాలని కాంగ్రెస్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సర్వ అక్షిత్ ఫోన్ చేసిన వెంటనే స్పందించి సామజిక హాస్పిటల్ వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. అక్షిత్ మాట్లాడుతూ యువత కు రక్తదానం పైన అవగాహనా కల్పించే కార్యక్రమం లు చేయాలనీ అన్నారు. ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు మరియు పేషంట్ కుటుంబ సభ్యులు అక్షిత్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, జనగాం రాజు, కొండగొర్ల బాలకృష్ణ, భరత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగుకాల్వల్లో అసంపూర్తి పూడిక తీత పనులు

### సిపిఎం నిరసన





**మిర్యాలగూడ నవభూమి జూన్ 9:-**పట్టణంలోని ప్రధాన మురుగు కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురంలోని మురుగు కాల్వను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం, ముత్తిరెడ్డి కుంట ప్రధాన మురుగుకాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు, మురుగుతో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన వ్యర్థాలు బ్రిడ్జిలపైనే వేసి తొలగించలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని, వర్షాలు పడితే నీరు పారకుండా జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నామమాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో పూడికను పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు ఎం.రవినాయక్ టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ జూన్9 (నవభూమి ప్రతినిధి) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మునగాల, మోతే, నడిగూడెం, చిలుకూరు మండలాలకు సంబంధించిన 244 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం లాంటిదని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఆశా కిరణం అన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, సంతోష్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దాశరథి పుట్టిన గ్రామంలో

# శిథిలమవుతున్న విజ్ఞాన మందిరం







**మహబూబాబాద్ టౌన్ మే 09, నవభూమి ప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయంగా నిలిచిన ప్రముఖ కవులు, స్వాతంత్ర్య సమరయోధులు దాశరథి సోదరులు %-% దాశరథి కృష్ణమాచార్యులు, దాశరథి రంగాచార్యులు %-% పుట్టిన ప్రదేశం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడురు మండలానికి చెందిన వారిగా తెలుగు జాతికి గర్వకారణం. తెలుగు సాహిత్యానికి వీరిద్దరూ అందించిన కృషి అపారమైనది. అయితే, వీరి బాల్యదినాలు గడిచిన గ్రామంలో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయం ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరిన సంగతి స్థానికులను కలచివేస్తోంది.గ్రంథాలయ భవనం ఓపెన్ ప్లాస్టరు ఊడి పోయి, ముదురుతున్న చీమ గూళ్లు, క్రిమికీటకాల ఆవాసంగా మారిపోవడం, గోడలు బీటలు పడిపోతూ భయానకంగా మారిన వాస్తవాలు ఈ ప్రాంత సాహితీ అభిమానులను కలవరపెడుతున్నాయి. నాడు చిన్నగూడురు గ్రామ ప్రజల చొరవతో స్థాపించబడిన ఈ గ్రంథాలయం ఒకప్పుడు గ్రామ యువతకు చదువుతో పాటు చైతన్యం, చరిత్రను అందించేది. కానీ, కాలక్రమంలో నిర్వహణ లేకపోవడం, నిధుల కొరత, అధికారుల విస్మృతి వల్ల ఇది పూర్తిగా వినియోగయోగ్యంగా లేకుండా పోయింది.ఈ భవనం సమీపంలోనే దాశరథి సోదరుల నివాస స్థలం ఉండటంతో, ఇది కేవలం ఒక చదువుల కేంద్రంగా మాత్రమే కాకుండా, సాహితీ చరిత్రకు ఓ సాక్షిగా కూడా నిలవాల్సినదిగా భావిస్తున్నారు స్థానికులు. ప్రస్తుతం గ్రామస్థులు, సాహితీ ప్రేమికులు, విద్యావేత్తల అభ్యర్థన ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ భవనాన్ని పునరుద్ధరించి, ఆధునిక వసతులతో కూడిన గ్రంథాలయంగా మారుస్తే,



అది కేవలం గ్రామ ప్రజలకే కాకుండా, తెలుగు భాషాభిమానులకు ఒక గొప్ప నివాళిగా నిలుస్తుంది. అంతేకాదు, దాశరథి సోదరుల జ్ఞాపకార్థంగా ఇక్కడ సాహిత్య జ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే, అది భవిష్యత్ తరాలకు విలువైన బహుమతిగా మిగులుతుందని అభిప్రాయపడుతున్నారు. నేడు నిర్వీర్యంగా కనిపిస్తున్న ఈ సాహిత్య క్షేత్రాన్ని తిరిగి జీవం పోసే పనిలో ప్రభుత్వం ముందుకు రావాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం ఈ డిమాండును పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకుంటే, ఇది కేవలం ఒక భవన పరిరక్షణగా కాక, తెలుగు సాహిత్యం, జ్ఞాన వారసత్వాన్ని సంరక్షించడంలో గొప్ప అడుగుగా నిలుస్తుంది. దాశరథి సోదరుల జన్మస్థలంలోని గ్రంథాలయం శిథిలావస్థలో ఉండటం తెలంగాణ సాహిత్య చరిత్రకు ఒక అవమానకరమైన అధ్యాయం. ఈ గ్రంథాలయం కేవలం ఒక భవనం మాత్రమే కాదు, తెలుగు సాహిత్య సంపదకు, స్వాతంత్ర్య సమర ఉద్యమ స్ఫూర్తికి ఒక నిలువుటద్దం. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఈ గ్రంథాలయాన్ని పునరుద్ధరించడం ద్వారా దాశరథి సోదరుల గౌరవాన్ని కాపాడాలని స్థానికులు, సాహిత్యాభిమానులు కోరుతున్నారు. ఈ సాహిత్య సంపదను కాపాడటం మనందరి బాధ్యత!చిన్నగూడురు ప్రజలు ఆశిస్తున్న ఈ గ్రంథాలయానికి నూతన జీవం ఇచ్చే రోజు ఎప్పుడు వస్తుందన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

### రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముస్లీం మైనారిటీలకు

# సామాజిక న్యాయం కరువు

◆ **ముస్లింలకు 2సార్లు మొండి చెయ్యిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**



**మిర్యాలగూడ నవభూమి జూన్ 9:-** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించాలన్న విషయం విస్మరించిందని బిఆర్ఎస్ మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఆరోపించారు. మొదటి సారి, రెండోసారి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే లేకున్న, ఇవ్వాలని ఉన్న ఒక ఎమ్మెల్సీకి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్న ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి కరువైందన్నారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఇమాంలకు రూ.12,000లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువతకు సబ్సిడీపై రుణాలిస్తామని ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండుసార్లు కీలక పదవుల్లో హోం మంత్రి, డిప్యూటీ సీఎం అవకాశాలు కల్పించారన్నారు. అదేవిధంగా ముస్లిం మైనార్టీలకు కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు స్థానిక సంస్థలలో ముస్లింలకు రాజకీయంగా ఎన్నో పదవులు ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల ఆర్థిక అభివృద్ధికి, ముస్లిం మైనార్టీ బాల, బాలికల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా 204 మైనార్టీ గురుకులాలు ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థికి రూ. 1.25లక్షలు ఖర్చుశారన్నారు. పేద మహిళ వివాహల కోసం రూ.లక్ష 116 ఆర్థిక సహాయం షాదిముబారక్, విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి పేద విద్యార్థుల విద్యా కోసం ఓవర్సీస్ స్కాలర్షిప్లు 20 లక్షల రూపాయలు, మసీదు మౌజమ్, ఇమామ్లు, మౌజంలకు తప్పకుండా హదియా ఇచ్చామన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదు బైంసా సికింద్రాబాద్ చాలా చోట్ల అల్లర్లకు జరిగిన విషయం మనకు తెలిసినదే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సామాజిక న్యాయం ముస్లింలకు సమాన హక్కు అందడం లేదన్నారు. ముస్లింలకు మంత్రివర్గంలో చోటు కల్పించక ముస్లిం సామాజికవర్గానికి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ గా స్థానిక సంస్థల్లో పదవులు ఇచ్చి రాజకీయంగా ఆర్థికంగా ఎదగకుండా చేయడం బాధాకరమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ముస్లిం సంక్షేమ కార్యక్రమాలు కూడా సరిగా నడపకపోవడం దురదృష్టకరమని వచ్చే స్థానిక ఎలక్షన్లో ఇప్పుడైనా ముస్లిం సమాజం కళ్ళు తెరిచి బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు.

### ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

# వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్’ కార్యక్రమాలు

**గంభీరావుపేట-నవభూమి:**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సోమవారం నాడు గంభీరావుపేట మండలం, గంభీరావుపేట గ్రామ రైతు వేదిక నందు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది.దీనిలో భాగంగా సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తలు %ట% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట గ్రామం లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.జి. ప్రియదర్శిని, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నుండి డా. జి.ప్రభాకర్, డా. ఎమ్. మహేష్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి. హెచ్. లోకేష్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ప్రవీణ్, ముకుందరావు, ఆయిలపామ్ క్లస్టర్ ఇంచార్జి డి. హరీష్, మార్కెట్ డైరెక్టర్ కోటలింగం, వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి, ప్రజ్ఞ , రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇండ్ల మంజూరులో.. రాజకీయం



**ఖమ్మం-నవభూమి :**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికీ 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఖమ్మం జిల్లాలోనూ ఆ మేరకు ఇండ్లు మంజూరు చేసింది. తొలుత మండలానికి ఒకటి చొప్పున పైలట్ గ్రామాన్ని ఎంపిక చేసింది. ఆ గ్రామాల్లో మాత్రమే కొంత మేరకు నిజమైన పేదలకు మంజూరు పత్రాలు పంపిణీ చేసింది. మొదట గ్రామసభల్లో మంజూరు పత్రాలు అందించి.. తీరా ఇల్లు కూల్చుకొని ముగ్గుపోసుకున్నాక జాబితాలో పేరులేదంటూ ఎగనామం పెట్టిన ఘటనలూ ఖమ్మం రూరల్ వంటి మండలాల్లో వెలుగు చూసిన విషయం విదితమే.ఇక, తొలుత మొదలైన పైలట్ గ్రామాల్లో కొంత వరకూ నిరుపేదలను ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసినప్పటికీ.. తరువాత అన్ని గ్రామాల్లో ప్రారంభించిన అర్హుల ఎంపికలో మాత్రం పూర్తిగా రాజకీయ శక్తులు ప్రవేశించాయి. ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల ఎంపిక బాధ్యతను సాక్షాత్తూ ప్రభుత్వమే అప్పగించడం, ఆ కమిటీ నిండా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలే ఉండడం, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారినే ఆ కమిటీ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడం, ఎంపికల్లో ఇందిరమ్మ కమిటీలదే అంతిమ నిర్ణయం కావడం, దీనిపై అనేక గ్రామాల్లో ప్రజాప్రతినిధులను పేదలు నిలదీయడం, కొన్ని గ్రామాల్లో అధికారుల సర్వేనూ అడ్డుకోవడం వంటి ఘటనలు జిల్లాలో చోటుచేసుకోవడం గమనార్హం. అయినప్పటికీ అమాత్యులు మాత్రం అన్ని సభల్లోనూ ‘రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం’ అనే మాటలు పలుకుతుండడంతో నిరుపేదల విస్మయం వ్యక్తం చేస్తుండడం విశేషం.నెరవేరుస్తామంటూనే సొంతింటి కలకు తూట్లు..నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తామంటూ సభల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నప్పటికీ.. షరతులు, నిబంధనల పేరిట అసలైన పేదల సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నట్లుగానే ఉంది. ప్రభుత్వం ఇస్తామంటున్న రూ.5 లక్షలతో ఉండడానికి గూడు కట్టుకుందామనుకున్న పేదల ఆశలు అడియాశలవుతున్నాయి. ముఖ్యంగా ఇందిరమ్మ కమిటీల ప్రమేయం గణనీయంగా ఉండడం, అధికార పార్టీకి చెందిన వారికే ఇండ్ల మంజూరులో అగ్రతాంబూలం వేయడం, కొన్ని వెసులుబాట్లు కూడా లేకుండా కఠిన నిబంధనలు విధించడం వంటివి ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను దూరం చేస్తున్నాయి.

# మున్నూరు కాపునకు మంత్రి పదవి ఇవ్వాలి

### మున్నూరు కాపు సంఘం డిమాండ్




**సిరిసిల్ల జూన్ 9నవభూమి బ్యూరో :**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పత్రిక సమావేశంలో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ...మంత్రి వర్గ విస్తరణ లో వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి రాక పోవడం చాలా బాధ కరమైన విషయం అని ప్రతి ఒక్కరికి ఆపదలో నేనున్న అని భరోసానిస్తు ప్రజల మన్నలను పొందుతున్నాడు. ఆది శ్రీనివాస్ కు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య. ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్ . దుమాల శ్రీనివాస్. కూరగాయల కొమురన్న. ఎర్రం మల్లయ్య . ఎర్రం రాజు. నీలి రవి. నీలి శంకర్. బైరి ప్రభాకర్. కోయినేని బాలయ్య. మహేష్ .తదితరులు పాల్గొన్నారు.

### అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

# ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్



**సిరిసిల్ల జూన్ 09నవభూమి బ్యూరో :**మొత్తం 134 దరఖాస్తుల రాక ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖకు 51, హౌసింగ్ 32, ఏడీ ఎస్-ఎల్ ఏ, డీఈఓ కు 7 చొప్పున, డిఆర్డీఓకు 6, జిల్లా సంక్షేమ అధికారి 5, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఉపాధి కల్పన శాఖకు మూడు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్, ఎంపీడీఓ బోయినపల్లి కి రెండు చొప్పున ఎస్పీ, ఎస్డీసీ, నీటి పారుదల శాఖ, సెస్, ఎక్సైజ్ శాఖ, మిషన్ భగీరథ, ఎల్డీఎం, ఏడీ హ్యాండ్ లూమ్స్, సీపీఓ కి ఒకటి చొప్పున దరఖాస్తులు మొత్తం 134 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ పాఠశాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేదు

### టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్



**మంగపేట,జూన్ 09(నవభూమి):**మంగపేట మండలంలోని రాజపేట గ్రామ ఆవాస ప్రాంతంలో ప్రభుత్వ విద్యాశాఖ అనుమతి రిజిస్ట్రేషన్ మరియు రికగ్నైజేషన్ (పర్మిషన్ )లేకుండా పాఠశాలను స్థాపించడం విద్యా వ్యవస్థ కు అన్యాయమని టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మన రాజపేట గ్రామంలో తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమనగా మన గ్రామంలో స్థాపించబడుతున్న ఎక్సలెంట్ పాఠశాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి రిజిస్ట్రేషన్ కానీ మరియు రికగ్నైజేషన్ కానీ అనుమతి లేదు ఇదేమిటి అని అడుగుతే ఆ పాఠశాల ప్రచారంలో మాకు పక్క గ్రామంలో మెయిన్ ఆఫీస్ ఉంది ఇది బ్రాంచ్ స్కూల్ మాత్రమే అని ప్రచారం చేస్తున్నారు.కానీ మెయిన్ బ్రాంచ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది సబ్ బ్రాంచ్ రాజుపేట ములుగు జిల్లాలో ఉంది కాబట్టి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ సర్టిఫికెట్ ఇవ్వడంలో లోకల్, నాన్ లోకల్ సమస్యలు ఎదురవుతాయి. ఈ విధంగా ఒక జిల్లా అనుమతి మరొక జిల్లాకు అనుమతి వర్తించదు కనుక విద్యను ప్రైవేటుపరంగా వ్యాపారం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుకుంటున్నారు.ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్న ఎక్సలెంట్ పాఠశాలను ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ టీచర్ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ అధికారులను కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**మహాముత్తారం జూన్09 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల ఉన్నతాధికారుల సమక్షంలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఉచిత విద్యతో పాటు పౌష్టికాహారం మరియు రెండు జతల బట్టలు, పుస్తకాలు, నోట్ బుక్కులు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. మారుతున్న కాలానుగుణంగా ఏ1 ద్వారా విద్యను బోధిస్తూ విద్యారంగాన్ని సమూల మార్పులతో తీర్చి దిద్దుతున్నామన్నారు. గ్రామ ప్రజలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల దుర్గయ్య, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాచర్ల శైలజ, ఉపాధ్యాయులు అనిల్, దేవి సింగ్, సంపత్, వేణు, కవిత, అపర్ణ, శారద, తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
హైదరాబాద్
మంగళవారం
10,జూన్,2025




## ప్రగతి చక్రానికి బ్రేక్‌లు

**నారాయణఖేడ్-నవభూమి:**వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గం పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పరంగా పరుగులు పెట్టిందనే చెప్పాలి. దశాబ్దాల కలలను సాకారం చేసే దిశగా అనేక అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యరూపం ఇచ్చింది. తలాపునే మంజీరా నది పారుతున్నా సాగునీటికి నోచుకోని పరిస్థితుల్లో వర్షాధార పంటలను సాగుచేస్తూ అతివృష్టి, అనావృష్టి బారినపడి అనేక ఒడిదుడుకుల మధ్య వ్యవసాయం చేస్తున్నారు ఈ ప్రాంత రైతులు.ఇక్కడి రైతుల కష్టాలకు చరమగీతం పాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని 1.65 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తరమైన బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి నాంది పలికింది కేసీఆర్ ప్రభు త్వం. నీటి సమస్య మొదలుకొని ప్రజల అవసరాలను గుర్తించి దశల వారీగా చేపట్టిన అభివృద్ధి నియోజకవర్గ రూపురేఖలు మార్చేసింది అనడంలో అతిశయోక్తి లేదు. ఇదంతా పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో గతించిపోయిన ప్రగతి శకం.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర సమయంలో కాలచక్రం ముందుకు సాగింది తప్ప ప్రగతి చక్రం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఎన్నికల్లో గట్టెక్కడమే లక్ష్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ నాయకులు ఊదరగొట్టిన ఉపన్యాసాలు ఉత్త ముచ్చట్లుగానే మిగిలిపోయాయి.

## జిల్లాలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు







**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 09** :జనగామజిల్లాలో శిక్షణ ఐఏఎస్.అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడప్రణయ్ సౌరబ్ శర్మ,హరీష్ చౌదరి,క్యారలీన్ సలోనిలు కలెక్టర్ కార్యాలయంకు సోమవారం చేరుకోగా వారిని అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్,(రెవెన్యూ)రోహిత్ కుమార్లు స్వాగతించారు. ఈసందర్భంగా కార్యాలయంలోసమావేశమై జిల్లాప్రధాన్యతాంశాలపై చర్చ జరిగింది. అనంతరం జనగామ మండలంలోని పెంబర్తి కోఅపరేటివ్ సొసైటీ కార్యకలాపాలనుఅడిగి తెలుసుకున్నారు. వస్తువులనుపరిశీలించారు. రఘునాధపల్లిలోని కన్యక పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట లైజన్ అధికారులుగా జిల్లామార్కెటింగ్ అధికారి నరేంద్ర,జిల్లాబిసిఅభివృద్ధి అధికారి రవీందర్లు ఉన్నారు.

## భూభారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

### సిఎంఆర్వో ప్రాజెక్ట్ సీసీఎల్ఏ సెక్రటరీ మంద.మకరందు




**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 09 :**ఈనెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నభూభారతిసదస్సులురైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని సీఎంఆర్ఓ ప్రాజెక్ట్ సిసిఎల్ఏ సెక్రటరీ మంద మకరందు అధికారులను ఆదేశించారు.సోమవారం జనగామమండలం యశ్వంత్ పూర్లోని పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూసదస్సు నిర్వహణతీరును సెక్రెటరీఆర్డీవో గోపిరామ్తో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగారైతులతో మాట్లాడుతూ భూభారతి చట్టం తీసుకొచ్చిందని రైతుల కోసమేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.దరఖాస్తులనుపరిశీలిస్తూ తెలియని విషయాలు%శీ%టే అధికారులనుఅడిగితెలుసు కోవాలని పొరపాట్లు చేయరాదన్నారు.భూభారతిలో రైతుల ప్రతిఒక్కసమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలియ చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్ తాసిల్దార్ హుస్సేన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి కలను సొంతం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 09 :**పేదింటి వారి సొంత ఇంటి కలను నిజం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి అన్నారు.మండలంలో సోమవారం కనుముక్కల గ్రామంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన నేపథ్యంలో లబ్ధిదారులు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణలో 10 ఏండ్లుగా ఏ ఒక్కరికి ఇల్లు అందించకుండా రెండుసార్లు ప్రజలను మభ్య పెట్టింది బీ ఆర్ఎస్ ప్రభుత్వం అని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ప్రజా పాలన అందిస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు పంచాయితీ కార్యదర్శి నరసింహ, మండల ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్ రెడ్డి, నాయకులు పాక జంగయ్య యాదవ్,కంటే లింగస్వామి యాదవ్,

## రైతు సమస్యలకు ఏకైక మార్గం భూభారతి రెవెన్యూ సదస్సు



**కోదాడ జూన్9(నవ భూమి ప్రతినిధి) :**రైతు సమస్యలకు ఏకైక మార్గం భూభారత రెవెన్యూ సదస్సు కార్యక్రమం అని ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. భూ సమస్యలు ఏదైనా ఉన్న భూభారత రెవెన్యూ సదస్సు లోని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వాజిద్ అలీ, పాలకి సురేష్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పాత్ర సమాజంలో కీలకం

◆ అర్హులైనా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లభించేలా చూస్తాం ◆ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య



**మంగపేట,జూన్ 09(నవభూమి ):**మీడియా పాత్ర సమాజంలో కీలకం అని అర్హులు అయినా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లభించేలా చూస్తాం అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. సోమవారం మంగపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనాయకుడు కుంజా సూర్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సామాజిక బాధ్యత మీడియా పై వుంది అదేవిధంగా సమాచారాన్ని సరిగ్గా ధ్రువీకరించి నిజాయితీగా వార్తలను అభిప్రాయాలను ఇచ్చిన సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి అని వార్తలను ఏ పక్షపాతం లేకుండా న్యాయంగా ప్రస్తుత పరిస్థితులకు వ్యక్తిగత ప్రభావాలకు లోను కాకుండా సామాజిక బాధ్యత ( అసత్య ప్రచారం చేయక ) సామాజిక సామరస్యాన్ని పొందించే విధంగా పనిచేస్తూ ఒక విలేఖరి బాధ్యతలు సమాజంలో న్యాయం సత్యం మరియు ప్రజాస్వామ్యాన్ని సుస్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ నైతికత ప్రామాణికత మరియు సామాజిక జవాబితారీతనం విలేకరి యొక్క ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని తెలియజేస్తూ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన, పెట్టబోయే సంక్షేమ పథకం లో ప్రజలతో పాటుగా మీడియా సోదరులలో అర్హులు అయినా వారికీ ఈ పథకాలు లభించే విధంగా మంత్రి సీతక్క చొరవ చూపిస్తారు అని తెలుపుతూ మీడియా కి ప్రభుత్వనికి మధ్య సంబంధం సమతుల్యంగా స్వాతంత్రంగా ప్రజాస్వామిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలి అని అన్నారు. సమాజంలో పారదర్శకత జవాబిదారితనం ప్రజా సంక్షేమాన్ని ప్రోత్సహించేలా ఉండాలి, ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పనిచేయాలి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సమాచారం సంభాషణలను సులభతరం చేయడమే ద్యేయం గా పనిచేయాలని అదేవిధంగా ప్రజల దగ్గర ఎవరైనా నాయకులు ఇల్లు, పింఛన్ లేదా సంక్షేమ పథకాలు ఇప్పిస్తాం అని ఎవరైనా నాయకులు ప్రలోబాలకు గురిచేస్తున్నారని మీదగ్గర సమాచారం ఉంటే కచ్చితంగా వారు ఏ స్థాయి నాయకులు అయినా వారిపై చర్యలు తీసుకుంటాం అని సూర్య అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి,జిల్లా హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాధ మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్‌లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్





**జనగామ నవభూమి ప్రతినిది జూన్ 09:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలుపికేష్ కుమార్(,రెవెన్యూ)రోహిత్ సింగ్లు అధికారులను ఆదేశించారు.సోమవారం,సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని,హనుమాన్ నాయక్ లతో కలిసిజిల్లాఅదనపుకలెక్టర్లు(స్థానికసంస్థలు)పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్లు వివిధ సమస్యల గురించి వినతులు ఇచ్చేందుకు వచ్చినవారినుంచి వివరాలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. ఈసందర్భంగా (64)ఆర్జీలను వారు స్వీకరించారు.అదేవిధంగా ప్రజలనుంచిస్వీకరించినఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు.ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని వాటిని పెండింగ్లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.జనగామ మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి పార్వతమ్మ, 28 గుంటల వ్యవసాయ భూమికి సంబంధించి భూ రికార్డులను సవరించి,పట్టాదారు పాస్బుక్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.లింగాలఘనపురంమండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన ఉప్పల సాగర్ తన సర్వేనంబర్ 234,237, 238,240,241 242,243/,249,250,251,257/,258, 260, 261, 262 భూములకు సంబంధించి ఆర్ఓఆర్ ప్రొసీడింగ్లు 1బి7బి రికార్డులుజారీ చేయుట గురించి విన్నవిస్తూ దరఖాస్తు చేసి యున్నారు.జనగామ మండలం, వెంకీర్యాల గ్రామానికి చెందిన నీల సత్తమ్మ, 29 గుంటల భూమిని అక్కకుమారుడు మోసంచేసి పట్టా చేయించుకొని,ఇబ్బందులుపెడుతున్నాడని, అటువంటి వారిపై చర్యలు తీసుకొని తన భూమిని ఇప్పించి, న్యాయం చేయగలరని మనవి చేస్తూ ఆర్జీ ద్వారా కోరారు.లింగాల ఘనపురం మండలం, కుందారం గ్రామానికి చెందిన సాయిలు, తన 27 గుంటల భూమి, అలాగే23గుంటలభూమి డిజిటల్ పెండింగ్లో ఉందని వాటినిసవరించి, పీపీబిలో ప్రింటింగ్ ఇప్పించుటగురించి అర్జీచేశారు.తరిగొప్పుల మండలం, కనీల కుంట గ్రామానికి చెందిన కలకుంట్ల నర్సింహులు, తన ఒక ఎకరం 20 గుంటల భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నించడమే కాకుండా అక్రమ పద్ధతిలో అదనంగా భూమి రికార్డును నమోదు చేయించుకున్న వారిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించనైనది.ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్లు జిల్లాఅధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,సీఎం ప్రజావాణి అర్జీలనుజిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,సత్వరమేపరిష్కరించాలన్నారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తులపరిష్కారంలో వేగంపెంచి త్వరితగతినపూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా రేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా జూన్మాసంలో మూడునెలలకు సంబంధించి (జూన్,జులై,ఆగస్టు)రేషన్ బియ్యం సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని,ఈమూడు నెలల రేషన్ బియ్యం ఈనెల 30వరకు ఇవ్వడం జరుగుతుందని కావున రేషన్ కార్డుదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.ఈప్రజావాణిలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డీపీవో స్వరూప డీఏఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీసీఎస్ఓ సరస్వతి, వివిధ శాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా వాసికెక్కిన మునీర్

### టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ



**మంచిర్యాల-నవభూమి :** ఉద్యమకారుడిగా, జర్నలిస్టుగా పనిచేసిన ఎండీ మునీర్ ఇక్కడి ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారని టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాలలో మునీర్ సంస్మరణ సభ నిర్వహించారు. అల్లంనారాయణ, దివాకర్‌రావుతో పాటు నాయకులు, జర్నలిస్టులు మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునీర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేస్తూనే తెలంగాణ ఉద్యమంలో మునీర్ చురుకుగా పాల్గొన్నారన్నారు. మాజీఎమ్మెల్యే దివాకర్‌రావు మా ట్లాడుతూ మునీర్‌తో తనకు చాలా ఏళ్ల అనుబంధం ఉన్నదని, అనేక విషయాలను తాను అతనితో చర్చించేవాడినన్నారు.టీబీజీకేఎస్ నాయకులు రామ్మూర్తి మాట్లాడుతూ మునీర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని, సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్టు అవార్డులు ఇచ్చేందుకు కృషిచేస్తామని, మునీర్ చరిత్రను పుస్తక రూపంలో తీసుకువస్తామని నిర్ణయం తీసుకున్నామన్నారు. మునీర్ సోదరుడు సందాని మాట్లాడుతూ చిన్నతనం నుంచి మునీర్ ఉద్యమాల్లో ఎలా పాల్గొనేవారో, ఎందుకు ఉద్యమ పంథాలో నడవాల్సి వచ్చిందో వివరించారు. ఇఫ్టూ జాతీయ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ పలు ఉద్యమాల్లో మునీర్‌తో కలిసి తాము పనిచేశామని, ఉద్యమ భావాలు కలిగిన వ్యక్తి కాబట్టే అతనంటే తమకు ఎంతో ఇష్టం ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే హె-143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్, కోశాధికారి యోగానంద్, జిల్లా కన్వీనర్ దాసరి ఉమేశ్, కో కన్వీనర్లు చెట్ల రమేశ్, రేణికుంట్ల శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ రవినాయక్, సీపీఐ ఎంఎల్ నాయకులు లాల్‌కుమార్, పీవోడబ్ల్యూ నాయకురాలు మంగ, రచయిత, కవి సుందిళ్ల రాజన్న, మునీర్ కుమారుడు మయూర్, మిత్రులు యాదిరెడ్డి, అబ్బాస్, సదాశివరెడ్డి పాల్గొన్నారు.మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలి ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు మునీర్ విగ్రహాన్ని సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణకు వినతి పత్రం అందించారు. మంచిర్యాలలో నిర్వహించిన సంస్మరణ సభలో కలిసి విన్నవించారు. సంస్థ ఉపాధ్యక్షుడు అక్బర్, మర్రి దీపక్, నోముల కృష్ణ, వెంకటేశ్, శ్రీనాథ్, జాఫర్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 104 ఏ డైనమిక్ క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ పెళ్లిరోజు వేడుక










**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:** జై వాసవి జై జై వాసవి, ఈరోజు పెళ్లి రోజు జరుపుకుంటున్న వాసవి క్లబ్ 104 ఏ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ ధర్మపత్ని లక్ష్మి కి ఆ వాసవి మాత నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయు ఆరోగ్యాలతో అందంగా ఆనందకరమైన జీవితాన్ని ప్రసాదించాలని ఆ వాసవి మాత కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ వారి పై ఉండాలని వేడుకుంటూ వారు వాసవి మాత సేవలో డైనమిక్ లీడర్ గా మనసున్న మారాజుగా అందరినీ కలుపుకొని మంచి సేవకుడిగా ఉంటూ 2025 వాసవి క్లబ్స్ అన్ని గ్రూపులని విజయపథం వైపు నడిపిస్తూ అందరికి వారి అమూల్యమైన సలహాలను, సేవలను పంచుతూ వారి విలువైన సమయాన్ని కేటాయిస్తూ వాసవి మాత కృపకు పాత్రులు అవుతున్నారు. ఈరోజు వారి పెళ్లి రోజు కావడంతో పలువురు వాసవి పెద్దల సమక్షంలో వారు కేక్ వద్దు ఫ్రూట్ ముద్దు అని పుచ్చకాయ ఫలాన్ని కట్ చేసి భావితరాలకు మార్గదర్శకుడు అయ్యారు. శ్రీ వాసవి మాత ఆశీస్సుల అనంతరం మధుర ఫలాన్ని కట్ చేసి పెద్దల ఆశీర్వాదం తీసుకుని భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మీకు భవిష్యత్తులో ఎంతో మంచి జరగాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా వేడుకుంటూ మరొకసారి మీ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మీ వాసవి ఇంటర్నేషనల్ జెంటిల్మెన్ క్లబ్ ప్రెసిడెంట్ తప్పీ అనిల్ కుమార్, మరియు ప్రత్యేక అభినందనలతో టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొల్లం హైమావతి.


## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ల ఆదేశాలతో జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సామాన్య కార్యకర్తలు, నాయకులకు కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతమైన పదవులను కట్టబెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని కులాలు, మతాల వారికి సమానమైన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ పాటించిన సామాజిక న్యాయం దేశ రాజకీయాలకు ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ పార్లమెంటరి నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చింతమళ్ళ రమేష్, లక్ష్మణ్ గౌడ్, కుంభం రాజేందర్, రుద్రంగి రవి, సిరివెళ్ల శభరి, ఆలేటి మాణిక్యం, డిఆర్, ఉపేందర్, దివ్య, కుందమళ్ళ శేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావ్యసుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జవహార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, నూతనకల్ మండల అధ్యక్షులు అశోక్, నాగారం మండల అధ్యక్షులు వలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు చింత సుధీర్, రవి, లక్ష్మణ్, ఎస్ శివ పాల్గొన్నారు.

## వాసవి సేవా సమితి సూర్యాపేట చైర్మన్‌గా రాంప్రసాద్‌ని నియామకం



**పాలకవీడు,జూన్ 6 నవభూమి ప్రతినిధి:**శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా చైర్మన్గా నేరేడుచర్ల గ్రామానికి చెందిన రాంప్రసాద్ ని నియమించిన సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ఈ సందర్భంగా వారి ఆదేశాల మేరకు శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి నియామక పత్రం పంపడం జరిగినది ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ చైర్మన్ టీజీ వెంకటేష వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టికి జిల్లా అధ్యక్షులు పురుషోత్తంకి ధన్యవాదములు పూరి సురేష్ శెట్టి సేవలు ప్రతి ఒక్కరికి మరువలేని జీవితం లాంటిది వారి సేవలను దృష్టిలో పెట్టుకొని కూడా తన వంతుగా సహకరిస్తానని తెలియజేయుచున్నాన్నారు. రాంప్రసాద్ నియామకం పట్ల పాలకవీడు వాసవీ సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్
మంగళవారం
10,జూన్,2025

# మాగంటి మృతి తీరని లోటు

వనపర్తి-నవభూమి :జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ సింగిరెడ్డి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తన సహాచరు డు, మృధుస్వభావి గోపినాథ్ జూబ్లిహిల్స్ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలందించారని మాజీ మంత్రి గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు.మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేల నివాళి..జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పార్థివదేహానికి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను, కుమారుడిని ఆయన ఓదార్చారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాలమరణం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆయన మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాగంటి మృతి పార్టీకి తీరనిలోటని, ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన మాగంటి ఎంతో సౌమ్యుడిగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. అనంతరం మాగంటి కుటుంబసభ్యులకుప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గుండెపోటుతో



ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడంపై మర్రి దిగ్భ్రాంతికి గురయ్యారు.

# దుకాణదారులంతా ఒకే ధరకు చికెన్ విక్రయించాలి

## చికెన్ షాప్ అసోసియేషన్ ముకుమ్మడిగా తీర్మానం



సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:- పట్టణంలో దుకాణదారులు విక్రయిస్తున్న చికెన్ ధరల్లో తేడాలు ఉండడంతో అందరం తీవ్రంగా నష్టపోతున్నామని దుకాణదారులంతా ఒకే ధరకుచికెన్ విక్రయించాలని సూర్యాపేట పట్టణ చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాబురావు అన్నారు. సోమవారం స్థానిక గాంధీపార్కులో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడి మొత్తాను తాము కొనుగోలు చేస్తున్నామని వ్యర్థాలకు టెండర్ పాడిన పాటదారులు తమకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తీసుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోడి బూరు తీసుకెల్బాలంటే మున్సిపాల్టీ వారికి రూ.500ల వరకు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నుంచి సేకరించిన వ్యర్థాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న టెండర్దారులు కొందరు పెద్ద దుకాణాల వారికే డబ్బులు ఇస్తూ చిన్న దుకాణాలను విస్మరిస్తున్నారని వారికి కూడా డబ్బులు ఇచ్చి వ్యర్థాలు కొనుకెల్యాలని తెలిపారు. చికెన్ దుకాణదారులు ఆర్డర్లకు పత్రిక ధరలను అమలు చేయాలని, ప్రతి రోజు పేపర్లో వచ్చే ధరకు అదనంగా కిలోకు రూ 10 పెంచి విక్రయించాలని తీర్మాణించారు. చికెన్ దుకాణదారులకు కిరాయిలు వెళ్ళక ఇల్లు గడిచే పరిస్థితులు లేవని కాబట్టి పట్టణ ప్రజలు పెంచిన ధరకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ ధరలను ప్రతి దుకాణదారుడు అమలు చేయాలని ఏ ఒక్కరు కూడా తక్కువ ధరకు చికెన్ విక్రయించి నష్టపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుమల్రెడ్డి, ఉపాధ్యక్షులు ఇంతియాజ్, కోశాధికారి సైదులు, కార్యవర్గ సభ్యులు గొంగ్ర నాగరాజు, ఖాన్, రాము, ఎం.డి.గాలీబ్, అశోక్, సత్యం, షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బై పాస్ రోడ్డు 4 పై ఓవర్ల నిర్మాణాన్ని 15రోజుల్లో ప్రారంభం

## రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి



మిర్యాలగూడ నవభూమి, జూన్ 9:- నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బై పాస్ రోడ్డుపై 4 పై ఓవర్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో విలేఖరులతో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని ఇక 15 రోజుల్లో ప్రారంభం చేస్తారని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లాలో ఒక్క సంవత్సరాం 1600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని ఆయన అన్నారు. మిర్యాలగూడ, నకిరేకల్ నియోజకవర్గంను కలుపుతూ 60 కోట్ల రూపాయలతో డబుల్ రింగ్ రోడ్డు నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై బనకచర్ల, తమ్మిడిహట్టి ఆనకట్టల నిర్మాణంలో కాంగ్రెస్ అడ్డుకో లేకపోయిందన్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఘోష్ కమిషన్ ముందు హరీష్ రావు పూర్తిగా అబద్ధాలు చెప్పారని ఆయన ఆరోపించారు. హరీష్ రావు వ్యాఖ్యలను తిప్పి కొడుతూ చంద్రబాబులాంటి వందబాబులు వచ్చిన బనకచర్ల ప్రాజెక్టును కట్టనివ్వమని ఆయన అన్నారు. బనకచర్లపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. శ్రీశైలం సొరంగం పనులు సత్వరం పూర్తి చేసి 6 లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాక ఇవ్వని హామీలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కెసిఆర్ ఎండబెట్టారని ఆయన ఆరోపించారు. కేసిఆర్ 6 కోట్ల లక్షల రూపాయలు అప్పులు చేసి దివాలా తీయించారని ఆరోపించారు. ఇంకా కెసిఆర్ కు జ్ఞానోదయం కలగలేదని ఆయన తెలిపారు. కేసిఆర్ చుట్టు దెయ్యాలున్నాయని ఆదెయ్యాలెవరో చెప్పాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ లున్నారు.

# మండల కేంద్రంలో గ్రామసభ అవగాహన కల్పించిన డాక్టర్ రాజశేఖర్,ఎంపీడీవో శ్రీనివాసరావు

వీపనగండ్ల జూన్ 10 నవభూమి :వీపనగండ్ల మండల గ్రామసభ నిర్వాణ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో శ్రీనివాసరావు డాక్టర్ రాజశేఖర్, పలు వ్యాధుల పట్ల సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ప్రతి కాలనీలో వాడవాడలో పరిసరాల ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు వివరించాలని అలాగే సీజనల్ వ్యాధుల పట్ల,పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన మరియు ముఖ్యం గా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం,మంగళవారం తప్పక నిర్వహించాలని అన్నారు. దోమల ద్వారా ప్రబలే వ్యాధులు అరికట్టవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమము గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఏపీఎం బుచ్చన్న, అంగన్వాడీ టీచర్స్ సుగుణ బాయ్, సువర్ణ, కమల, ఎల్లమ్మ,మహేశ్వరి, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, ఆయా కార్యాలయ అధికారులు ఆరోగ్య సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

◆ పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి ◆ సోలార్ విద్యుత్ప్లాంట్ ఏర్పాటుకుఅనువైన భూములను10 రోజుల్లో గుర్తించాలి

జనగామ నవభూమి ప్రతినిది జూన్ 09 :తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులుచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు కార్య క్రమాలు చేపడుతున్నదనిరాష్ట్రపంచాయతీ రాజ్ గ్రామీణఅభివృద్ధిశాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) సి.ఎస్ కే.రామ కృష్ణా రావులతో కలిసి బడిబాట, ఇందిరామహిళాశక్తి కార్య క్రమాలపై జిల్లాకలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్సో డిఆర్డిఓడిఈఓ వసంత ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఈసంధర్భంగా,మంత్రి దనసరి అనసూయ(సీతక్క) మాట్లాడుతూకోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగుపడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు.మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీకు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తిచేయాలని వీటిని సిఎం చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని చాలాజిల్లాలో వీటిపురోగతి ఆశించినస్థాయిలోలేదన్నారు. పంచాయతీరాజ్శాఖ ఇంజనీర్లసమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువులోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళాసంఘాలతో ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతిఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతా వరణంలో పిల్లలకు ఏకరూపదుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదే



శించారు.ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభ ఉత్సవ సందర్భంగా పారిశు ధ్యనిర్వహణకు అధికప్రాధాన్యతకల్పించాలన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరునిల్వ ఉండకుండా చూసుకోవా లన్నారు.గ్రామీణ ప్రాంతాలు,గిరిజనప్రాంతాల్లోమహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు,పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాలకోసం మహిళలుపోయేదుస్థితి రాకుండా జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళాసంఘాలనుతయారుచేసిగ్రూపులో చేర్పించాలన్నారు. మహిళాసంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాలఅనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ,ప్రస్తుతం రాష్ట్రంలో బడిబాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు.100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గిఉండాలన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధనపద్ధతులపైశిక్షణఅందించామన్నారు. 10వతరగతి పూర్తిగాసాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పైచదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీఎస్ సూచించారు.పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమంతో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వపాఠశాలోకల్పిస్తున్నసదుపాయాలుఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య,డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలన్నారు.స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమా వేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్మెంట్ గురించి చర్చించాలన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో 20 లక్షలపైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందన్నారు. తొలిమెట్టు కార్యక్రమంమరింతసమర్థవంతంగాఅమలు చేయాలని,దీనిపై కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధవహించి రెగ్యులర్గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెర వేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలాకీలకమని సీ.ఎస్ తెలిపారు ఇందిరామహిళాశక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వపాఠశాలలఏకరూపదుస్తులుకుట్టిన మహిళలందరికి కుట్టుకూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈనిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలన్నారు.110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తిభవనాలను నిర్మిస్తుందని,వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలన్నారు.నారాయణ పేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్పంప్ ఏర్పాటుచేశామని అదే విధంగా అన్ని జిల్లాలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.

## స్నేహాపురి కాలనీ అధ్యక్షులుగా

# గంగిడి రాంరెడ్డి ఎన్నిక

◆ కాలనీ ఎన్నికల్లో 21 ఓట్ల మెజారిటీతో గెలుపు ◆ సహకరించిన ఎమ్మెల్యే, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు
◆ స్నేహపురి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి ◆ స్నేహపురి కాలనీ అభివృద్ధికి,సంక్షేమానికి నిరంతరం పాటుపడతా





ఇబ్రహీంపట్నం, జూన్ 9 (నవభూమి ప్రతినిధి) : తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ లోని స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై గెలుపొందాడు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లు ఉండగా అందులో గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గంగిడి రాంరెడ్డి విజయం సాధించడం పట్ల కాలనీ వాసులు ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెల్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహాకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి, కార్యానిర్వాహక సభ్యులుగా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, పి.సురేంద్ర, ఎం.రామకృష్ణా రెడ్డి, యు.శ్రీనివాస్, బి.మురళీ మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ భాషా, పి.కల్పన శ్రీనివాస్ రెడ్డి, డి.అన్నపూర్ణ అంబయ్య, కె.సుచరిత గోవర్ధన్ రెడ్డి, తదితరులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. త్వరలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో ఓపెన్ జిమ్ము, చిల్డ్రన్ పార్క్, ఐ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కాలనీ వాసులంతా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు రాబట్టి, కాలనీని మరింతగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కాలనీని మరింతగా విస్తరించేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులను కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో దక్కని చోటు

నిజామాబాద్-నవభూమి :రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి జిల్లాకు నిరాశే ఎదురయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలవుతుండగా..మంత్రివర్గంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి ఎవరికీ చోటు దక్కలేదు. ఆదివారం జరిగిన మంత్రి వర్గ విస్తరణలో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రి యోగం దక్కింది. కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైనప్పటి నుంచి ఇంతవరకూ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది.నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో ఒక్కరికీ చోటు దక్కలేదు. క్యాబినెట్ కూర్పులో భాగంగా తప్పకుండా ఎవరికో ఒకరికి మంత్రియోగం పట్టుకుంటుందని అంతా ఆశించారు. కానీ అందుకు భిన్నంగా పరిస్థితులు వెలుగు చూశాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌కు మంత్రి పదవిని కట్టబెట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మరో ఎమ్మెల్యేను మంత్రి చేశారు.సీఎం సొంత జిల్లాకు ముచ్చటగా మూడో మంత్రి వచ్చాడు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు కనీసం ప్రాతినిధ్యం కరువైంది. సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఖాయమన్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అసలు ఏం జరిగిందో ఆదివారం తెల్లారే సరికి ఆ ఊసే లేకుండా పోయింది. కొత్త ఎమ్మెల్యేలకు చోటు దక్కలేదు. 18 నెలలుగా ఆశగా ఎదురు చూస్తున్న క్యాబినెట్ బెర్త్ వేరే జిల్లాలకు వెళ్లడంతో ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ నేతలంతా తీవ్ర నిరాశకు గురవుతున్నారు.భంగపాటే మిగిలింది..కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా, ఉమ్మడి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యేగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కొనసాగుతున్నారు. 1999లో మొదటిసారి సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009లోనూ వరుసగా బోధన్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2014లో బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. 2018లోనూ షకీల్‌పై విజయం సాధించలేక చతికిలబడ్డారు. 2023లో బొటాబొటిన 3,062 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం కైవసం చేసుకున్నారు. మాజీ మంత్రిగా పని చేసిన అనుభవం ఉండడంతోపాటు కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పేరుంది.టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కించుకున్న రేవంత్ రెడ్డికి సుదర్శన్ రెడ్డి అత్యంత సమీప బంధువు. పీసీసీ చీఫ్‌గా పని చేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలు భారీగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డికి బోధన్ ఎమ్మెల్యే బహిరంగంగానే సపోర్ట్‌గా నిలిచారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవడం, సీఎంకు బంధువు కావడంతో బోధన్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఖాయమనే ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. 18 నెలల నుంచి ఎక్కడ చూసినా ఇదే మాట వినిపించింది.

# సూర్యాపేటలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు







సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:- నేడు సూర్యాపేటలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభ చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, కోదాడ శాసనసబ సభ్యురాలు ఉత్తమ పద్మావతి రెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, వారితో కలిసి పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పాల్గొన్నారు నేడు సూర్యాపేట లో ఎలక్ట్రిక్ బస్సు 79 బస్సులలో , డీలక్స్ 7 ఎక్స్ప్రెస్లు 72, సూర్యాపేట నుండి దేవరకొండకు 11 బస్సులు, సూర్యాపేట నుండి నల్గొండకు 5, సూర్యాపేట నుండి మాచర్ల కు 5, సూర్యాపేట నుండి హైదరాబాదుకు 20 ఎక్స్ప్రెస్లు, సూర్యాపేట నుండి హైదరాబాదుకు డీలక్స్లు 7,సూర్యాపేట నుండి హనుమకొండ కు 12 , సూర్యాపేట నుండి ఖమ్మం కు 5, సూర్యాపేట నుండి కోదాడకు 4, సూర్యాపేట నుండి యాదగిరిగుట్ట కు 10 , ప్రతిరోజు ప్రయాణం జరుగును. కుడివైపు ఎడమవైపు రెండు సీట్ల చొప్పున మొత్తం 41 సీట్లు, డ్రైవర్ సీటు 1 మొత్తం 42 సీట్లు,. సూర్యాపేట నుండి హైదరాబాద్ కేవలం డీలక్స్ లు మాత్రమే 7 ప్రయాణం జరుగును.

# కల్వరాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ



వీపనగండ్ల జూన్ 10 నవభూమి : వీపనగండ్ల మండల కల్వరాల గ్రామానికి చెందిన పల్వరు వెంకటేశ్వర్లు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంజూరు అయిన 60,000/- రూపాయల సీఎంర్ఫ్ చెక్కును నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు గ్రామ మాజీ ఎంపీటీసీ లు బండారు పెంటయ్య, పూరు శేఖర్ తోగుట పల్వారు వెంకటేశ్వర్లు 60,000/- రూపాయల సీఎంర్ఫ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బందేల శ్రీకాంత్, రాఘవేంద్ర, మండ్ల శివుడు, తడకల నాగరాజు, పోచమోని మల్లేష్,వడ్డే దేవన్న తదితరులు పాల్గొన్నారు.

